అడల్ట్స్ ఓన్లీ కథ

# తీరిన కోరిక

తటవర్తి రామచంద్రరావు

‘‘పూల బరువుతో సాగిపోతున్న నీ జడ. సౌందర్య ఖనులతో బరువెక్కి వొంగిన నీ తనూలత. ముద్దెట్టుకోమని ఊరించే నీ మెడమీది పుట్టుమచ్చ. కోరికల బరువుతో అరమోడ్పులైన నీ కళ్ళు..’’

‘‘నాకేం కోరికలు లేవులెండి’’

‘‘ఏదీ నా కళ్ళల్లోకి చూసి ఆ మాట అను’’

‘‘చూడకుండానే తినేస్తున్నారు. చూస్తే ఇక బ్రతకనిస్తారా’’

‘‘మనస్సు సౌందర్యాన్నీ హాయినీ వదులుకోలేదు’’

‘‘మీ చేతి కుంచెకే కాదు మీ మాటలకీ వన్నెచిన్నెలు తిరుగుతున్నాయి. మన పెళ్ళయి ఐదేళ్ళయింది. నేనింకా అందంగా కనిపిస్తున్నానా మీకు?’’

‘‘నా కళ్ళెట్టుకు చూడు. నా కుంచెతోనే కాదు నా పెదాలతో నీ ఒళ్ళంతా డిజైన్లు వేయాలని వుంది’’

‘‘మీవన్నీ చిలిపికోరికలు’’

‘‘ఊరిస్తూ వేధించకపోతే ఒక ముద్దిచ్చి నా దాహం తీర్చరాదూ!’’

‘‘అయ్యా! ఇది పట్టపగలు. మీ మూడేళ్ళ కూతురు ఇంట్లో ఘూర్ణాలా తిరుగుతోంది. శృంగారానికిది వేళకాదు.’’

‘‘నీలాంటి సోగ కన్నుల రాణి నా రాణి అయితే పగలే వెన్నెల!’’

‘‘మీ కంపెనీలో ఫేషన్ పెరేడ్ నాటినుంచి మీ అల్లరి బాగా పెరిగింది’’

‘‘అది నా తప్పుకాదు. ర్యాంపుమీద అంత హొయలు వలకపోసి అందర్నీ అదరకొట్టడం నీ తప్పు!’’

‘‘అప్పుడెలా వాక్ చేసానో తల్చుకుంటే ఇప్పటికీ నాకు సిగ్గేస్తుంది’’


‘‘అలా సిగ్గులొలక పోసావు కనుకనే అందర్నీ మురిపించి ఫస్టు ప్రయిజు కొట్టేసావు. అప్పుడు నేనెంత గర్వపడ్డానో తెలుసా!’’

‘‘మీ ఎమ్‌డీగారి భార్య ఒకప్పుడు మోడలింగ్ బ్యూటీ. కనుకనే అంత బాగా వాక్ చేసి ఫస్టు ప్రయిజు గెల్చుకుంది. ఆ బహుమతిని ఆవిడ నాకివ్వటం ఆమె గొప్పతనం!’’

‘‘ఆవిడే కనుక ఆ ప్రయిజు అందుకొని వుంటే ఎమ్.డి.గారి భార్య కనుక ఇచ్చారని అంతా అనుకొని ఉండేవారు. అందుకే ఆవిడ పుచ్చుకోలేదు. అంతమందిలో నీకొక్క దానికే ఇచ్చిందంటే నువ్వు డిజర్వింగ్ కనుక!’’

‘‘ఎంతయినా కంపెనీ చీఫ్ డిజైనర్ గారి భార్యను కదా!’’

‘‘ఏమయితేనేం? ఎమ్‌డీగారి దంపతుల్ని ఇంటికి భోజనానికి పిల్చి నీ పాక శాస్త్ర ప్రావీణ్యంతో వాళ్ళని దుమ్మెత్తించావు. ఆవిడ మెచ్చుకోవటమే నాకాశ్చర్యంగా ఉంది. సాధారణంగా



ఒక ఆడదాని వంటని. మరో ఆడది మెచ్చుకోదు.''

''అది ఆవిడ మంచితనం. అదేమోకాని ఆయన తరహాయే నాకు నచ్చలేదు''

''ఏం? ఎందుకని?''

''అబ్బ అలా కళ్ళతో తినేస్తాడేమిటండీ?''

''నీలాంటి చక్కని చుక్క ఎదురుగా నోరూరిస్తుంటే చస్తాడా. పాపం!''

''ఛీ! పొండి. ఆవిడ పక్కనే ఉన్నదని కూడా చూడడు. ఆయన చూపులకి ఎంత బిక్క చచ్చిపోయానో తెలుసా!''

వాళ్ళ సరస సంభాషణకి అంతరాయం కలిగిస్తూ కాలింగ్‌బెల్ మ్రోగింది. అనుపమ వెళ్ళి తలుపు తీసింది. ఎవరి గురించి ఇంతసేపూ మాట్లాడుకుంటున్నారో అతనే గుమ్మంలో సిద్ధమయ్యేసరికి ఆమె నివ్వెర పోయింది.

శ్రీధర్ కంగారుగా లేచివచ్చి ''రండి సార్. రండి'' అన్నాడు.

వందన టెక్స్‌టైల్స్ ఎమ్‌డి సాగర్ చిరునవ్వుతో లోపలకి వచ్చాడు.

''మీ సండేని పాడు చేయటం లేదు కదా!''

''అబ్బే, మీరు రావటం మాకెప్పుడూ సంతోషమే!'' అన్నాడు శ్రీధర్ కుర్చీ చూపిస్తూ.

''ఇల్లు చిన్నదే అయినా మీ ఆవిడ టేస్టు గొప్పది. చక్కగా తీర్చిదిద్దినట్టుంది'' అన్నాడు సాగర్ ఆమె వైపు చూసి నవ్వుతూ.

'ఇది చెప్పటానికా ఇంత దూరం వచ్చారు మహాశయా!' అన్నట్టు చూసి ఆమె వెళ్ళిపోయింది.

''ఆ వేళ ఫేషన్ పెరేడ్ సక్సెస్ అయిందంటే అదంతా నీ డిజైన్ల వల్ల.''

''అంతా మీ ప్రోత్సాహం సార్! నేను గొప్పగా చేసిందేమీలేదు''

''నువ్వెంత మోడస్టీగా ఉన్నా నీ టేలెంటు నాకు తెలుసోయ్! అందుకే నీకు ప్రామోషను ఇవ్వాలనుకుంటున్నా!''

కాఫీ కప్పులతో వచ్చిన అనుపమ చకితురాలైంది.

''మెనీ మెనీ థేంక్స్ సార్!'' అన్నాడు శ్రీధర్.

''నీకు జీతం పెరిగాక నీ స్టేటస్‌కి తగ్గట్టు మంచి ఇంటికి మారండి. ఏమంటావు అనుపమా!''

ఆమెకేమనలో పాలుపోక ఇబ్బందిగా నవ్వి వూరుకుంది.

''మీరెలా చెపితే అలా చేస్తాం సార్!'' అన్నాడు శ్రీధర్.

''అన్నట్టు, వచ్చిన పని మరిచా! వచ్చేవారం మనం టూరు వెళ్ళాలనుకున్నాం కదా! ఇక్కడ నాకో ముఖ్యమైన పని పడింది. నువ్వొక్కడివే ముంబైకి వెళ్ళి మన కస్టమర్సుకి నీ డిజైన్లు చూపించి వాళ్ళని ఇంప్రెస్ చేసి ఆర్డర్సు సంపాదించు. నీకు ఫ్లయిట్ టిక్కట్లు, హోటలు బుకింగ్ అరేంజి చేయమని సెక్రటరీతో చెప్పాను''

సాగర్ వెళ్ళిపోయాక ''ఆయన ఎంత మంచివారో చూసావా?'' అన్నాడు శ్రీధర్.

''ఇది చెప్పటానికి ఆయన ఇంటికి రావాలా? రేపు ఆఫీసులో చెప్పచ్చు కదా! పోనీ ఫోన్లో చెప్పచ్చు కదా! లేకపోతే మిమ్మల్నే ఇంటికి పిలవచ్చు!'' అంది నొసలు చిట్లించి.

''మనమంటే అభిమానమని ఎందుకనుకోవు?''

''ఎందుకో మీరాడదయి పుట్టుంటే తెలిసివుండేది!''

''నువ్వొట్టి అనుమానం మనిషివి!'' అని అతను నవ్వేసాడు.

శ్రీధర్ ముంబైకి వెళ్ళిన మర్నాడు సాయంత్రం మళ్ళీ వచ్చాడు సాగర్.

''సారీ! ఆ వేళ ఒట్టి చేతులతో వచ్చాను'' అంటూ ఓ పెద్ద ఊలు బొమ్మని ఆమె కూతురు చేతుల్లో పెట్టాడు.

''అయ్యో! ఎందుకండీ!'' అంది ఆమె మొహమాటంగా.

''నీకివ్వాల్సింది నీకు తెచ్చాను'' అని నవ్వుతూ ఓ కవర్ని అందించాడు. ఆమె దాన్ని తీసుకోటానికి తటపటాయించింది.

''శ్రీధర్ ప్రమోషను ఆర్డర్సు!''

''ఆయన వచ్చాక ఆయనకు ఇవ్వవచ్చు కదండీ!'' అంది బిడియంగా.

''సంతకం చేసేముందు నీకు చూపిద్దామని.''

అప్రయత్నంగా దాన్నందుకుని చదివింది. ఒక్కసారిగా రెట్టింపు జీతం. ఆమెకు ఆనందం కన్న ఆశ్చర్యమెక్కువ కలిగింది.

''ఇది చాలా! ఇంకా ఏమన్నా కావాలా? నిరభ్యంతరంగా అడుగు. అతని సక్సెస్‌కి ఇన్స్పిరేషన్ నువ్వు. నీకడిగే అర్హతా ఉంది. హక్కూ ఉంది.''

''నాకేం తెలుసండి?'' అంది బిడియంగా కళ్ళు దించుకుని.

''నువ్వెంత అద్భుత సౌందర్యవతివో నువ్వు రోజూ చూసుకునే అద్దానికి తెలియదూ?''

ఆమె ముఖం ఎర్రగా కందిపోయింది.



## కోలీవుడ్ నంబర్ వన్?

**తమిళ సినీ రంగంలో సిమ్రాన్, జ్యోతిక పెళ్లి చేసుకుని సినిమాలకు గుడ్‌బై చెప్పిన తర్వాత ఆ రేంజ్ హీరోయిన్ ఇప్పటి వరకూ ఎవరూ అనేది సరిగ్గా స్థిరం కాలేదు. నయనతార, త్రిష, శ్రియ, అసిన్- ఈ నలుగురిలో ఎవరో ఒకరు నంబర్ వన్ హీరోయిన్‌గా ఎదిగే అవకాశాలున్నాయి. అయితే వీళ్లలో కూడా నయనతారకే ఎక్కువ చాన్స్ వుందనేది సినీ పండితుల అంచనాలు. సూపర్‌స్టార్ రజనీతో నటించడమే కాకుండా, యూత్‌లో ఫాలోయింగ్ వున్న విజయ్‌లాంటి హీరోతో, కమర్షియల్‌గా క్రేజ్ వున్న అజిత్ లాంటి నటులతో జంటగా నటిస్తున్నందున నయనకే టాప్ పొజిషన్ గ్యారంటీ అంటున్నారు.**

''బంగారు తీగలాంటి నీ వొళ్ళు, పూలను మురిపించే నీ లావణ్యం, పరిపూర్ణమైన నీ అంగ సౌష్టవం! నీలాంటి అందకత్తెని నేనెక్కడా చూళ్ళేదు అనుపమా!''

''పెళ్ళయిన పరాయి స్త్రీతో మీరిలా మాట్లాడ్డం మర్యాద కాదు'' అంది కాస్త తీవ్రం గానే.

''ప్లీజ్! నన్నపార్థం చేసుకోకు. మా కంపెనీ బ్యూటీ ప్రోడక్ట్సుని మార్కెట్ చేద్దామనుకుంటు న్నాము. నీలాంటి అందమైన వాళ్ళు ఏడ్స్‌లో కని పించి ప్రొమోట్ చేస్తే మా సేల్సు పెరుగుతాయి. నువ్వందమైనదానివని చెప్పాను. నేనన్నదాంట్లో అబద్ధమేముంది? అనుచిత మేముంది?''

ఆమె కేమనాలో పాలుపోలేదు.

''ఈ రోజుల్లో ఎంతోమంది హౌస్‌వైఫ్స్ ఏడ్స్‌లో కనిపిస్తున్నారు. నేనందర్నీ అడుగుతు న్నానా? నువ్వంటే ప్రత్యేకమైన అభిమానం కనుక. సరేనంటే రేపే అగ్రిమెంటు పంపిస్తాను.''

''వద్దండి. ఆయనకి తెలియకుండా నేనేమీ చేయను. చేయలేను''

''భలేదానివే! భార్య సంపాదించి తెస్తానంటే శ్రీధర్ మాత్రం వద్దంటాడా? అదీకాక, మీ అత్త గారి అనారోగ్యం సంగతి నీకు తెల్సిందే! ఆవిడ వైద్యానికి అతను రెండుసార్లు లోను తీసుకున్నాడు. మళ్ళీ అవసరం రావచ్చు. అతనికి నువ్వు సాయపడటం నీ ధర్మం కాదా!''

ఆమె ఇబ్బందిగా చూసింది.

''మరోలా అనుకోకు. మీకు అవ సరాలు ఉన్నాయి. సంపాదించే మార్గమూ ఉంది. ఇందులో బలవం తమేమీ లేదు. ఆలోచించు''

ఆ మర్నాడు ముంబై నుంచి శ్రీధర్ ఫోన్ చేసి ఆమెతో మాట్లా డాడు.

ఆమె ఏడ్స్‌లో పాల్గొనే విషయం గురించి సాగర్ తనే ఫోన్ చేసి చెప్పా డట. దొరికిన ఛాన్సుని వదులుకోవ ద్దని ఆమెతో చెప్పాడు.

''మీరు ముందు ఊర్నించి రండి. అప్పుడు ఆలోచిద్దాం'' అందామె.

కాని, ఆ సాయంత్రానికే మళ్ళీ సాగర్ ఇంటికి వస్తాడని ఆమె ఊహిం చలేకపోయింది. తను శ్రీధర్ని ఒప్పిం చానని ఆమె సంతకం కోసం అగ్రి మెంటు ఫారం తెచ్చానని చెప్పాడు. అది చదివేసరికి ఆమె ఆశ్చర్యంతో తలమునకలైంది. ఆమె ఒప్పుకోవాలే కాని లక్షలు వచ్చి పడతాయని దాని సారాంశం. అడ్వాన్సుగా పాతికవేల చెక్కుని అతను చేతబట్టేస రికి ఆమెకు మతే పోయింది.

''ఇంకా ఏమిటి ఆలోచిస్తున్నావు? కావాలంటే శ్రీధర్‌తో మాట్లాడు'' అని అతనికి ఫోన్ చేసి ఆమెకు రిసీవరు అందించాడు సాగర్.


''అగ్రిమెంటు కాపీని నాకాయన ముందే ఫేక్సు చేసారు. అందులో మనం భయపడటానికి ఏమీ లేదు అనూ! తర్వాత నీకు నచ్చకపోతే అప్పుడే మానెయ్యచ్చు. ఆయనంత అభిమానంతో చెపు తూంటే కాదనటం మర్యాద కాదు'' అని నచ్చచె ప్పాడు.

ఆమె సంతకం చేసిచ్చిన కాగితాన్ని చేతబట్టు కుని ''ఇప్పుడు నీ వర్త్ ఎంతుందో నీకు తెలి యదు'' అని నవ్వాడు సాగర్.

''మీ మేలు ఎప్పటికీ మర్చిపోలేము'' అంది మనస్ఫూర్తిగానే.

''దిసీజ్ నథింగ్! నువ్వడగాలే కాని ఇంతకంటే ఎక్కువ చేస్తాను. అంతా నీ చేతుల్లో ఉంది అను పమా! నువ్వు తెలివైన దానివి. ఇదంతా నేనెందుకు చేస్తున్నానో నీకీపాటికి అర్థమయ్యే ఉంటుంది.''

ఆమె వెలతెలబోతూ చూసింది.



ఆమె కళ్ళ ముందుంటే చల్లని వెన్నెల్లో ఉన్నంత హాయిగా ఉంటుందన్నాడు. ఆమెతో మాట్లాడు తుంటే అమృతాన్ని గుటక వేస్తున్నంత అనుభూతి కలుగుతోందన్నాడు. పువ్వులకి తామెంత అందంగా ఉంటాయో తెలియదుట! తామెంత సువాసనలు వెదజల్లుతాయో తెలియదుట! ఆమెను మొదటి సారి చూశాక అతనికలా అనిపించిందన్నాడు. అత నిలో సర్వస్వాన్ని ఆమెయే ఆక్రమించుకుందిట! ఆమె పొందు పొందని తన బ్రతుకు వృధా అన్నాడు. ఆమె మీద కోరికతో తను పిచ్చివాడైపో తున్నానన్నాడు.

అతను ఏకధాటిగా అలా మాట్లాడుతూంటే ఆమె స్థాణువే అయిపోయింది.

''మీకింత చేస్తున్నానే నా యీ ఒక్క కోరిక తీర్చలేవా? ఒకే ఒక్క సారి... మళ్ళీ నిన్నెప్పుడూ అడ గను. నామీద దయ చూపు అనూ!'' అంటూ ఆమె వైపు ఒక్క అడుగు వేసాడు.

గొంతు డెక్కట్టి ఆమెకు నోట మాటరాలేదు. అతన్ని ఆగమ న్నట్టు చెయ్యి చూపి రెండడుగులు వెనక్కి వేసింది.

''నా ప్రాణం నీ చేతిలో ఉంది. నా చేతిలో మీ భవిష్యత్తు ఉంది. ఇది మన అవినాభావ సంబంధము నుకో! మరేమనుకో! ఆలోచించు కుని నీ అంగీకారం చెప్పు. రేపిదే వేళకి మళ్ళీ వస్తాను''

★ ★ ★

సాగర్‌కి ఇప్పుడు మహా హుషా రుగా ఉంది. అతను ఎందరో అందకత్తెలని చూసాడు. కాని,

## నేను నటించడం లేదు

**బక్కపల్చని భామ త్రిష- త్వరలోనే కన్నడ సినిమా రంగంలోకి కూడా అడుగుపెడుతోంది అనే వార్తలొచ్చాయి ఈమధ్య. అయితే ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని కొట్టిపారేసింది త్రిష. 'నేను తెలుగు, తమిళ సినిమాలకే డేట్లు ఇచ్చుకోలేనంత బిజీ బిజీగా వుంటే ఇంక నడె న్గా కన్నడ సినిమాకి కాల్షీట్లు ఎలా ఇవ్వగ లను? ప్రస్తుతానికి అలాంటిదేం లేదు' అని తేల్చి పారేసింది. అవును మరి- మలయాళ, కన్నడ సిని మాల్లో కంటే తెలుగు, తమిళ రంగాల్లోనే గిట్టు బాటు పారితోషికం లభిస్తుంది కూడా.**

అనుపమలాంటి అపురూప సౌందర్యవతిని, అనన్య లావణ్యవతిని ఇంతవరకు చూడలేదు. ఒక్కసారి ఎలాగయినా ఆమెను తన దాన్ని చేసుకోవాలని ఉవ్విళ్ళూరాడు. తను ఆగర్భ శ్రీమంతుడు. అదను చూసి ఎరవేసాడు. శ్రీధర్‌కి లాభం చేకూరితే అనుపమ తన వలలో పడక తప్పదనుకున్నాడు... ఆమె కాదనలేదు! అతనికి మహదానందంగా ఉంది.

అయితే రాత్రి పది తర్వాత తన కారుని దూరంగా పార్కుచేసి కాలినడకన ఇంటికి రమ్మంది. తలుపులు తట్టవద్దంది. దగ్గరగా వేసి ఉంచుతానంది. లైటు వేయనంది. అతన్ని వెయ్యద్దంది. ఒక్క మాటయినా పలక్కుండా తన కోరిక తీర్చుకున్న వెంటనే గప్‌చుప్‌గా వెళ్ళిపోవాలంది చుట్టు పక్కల ఎవర్నీ అనుమానం రాకూడదని. ఇంట్లో చంటి పిల్ల చూస్తే బాగుండదని భయపడుతుందని - ముందు జాగ్రత్తకోసం ఇంతగా చెప్పుతున్నానంది.

కళ్ళారా చూసిన ఆ అందాలు తన స్వంతం కానున్నాయి. ఆమె షరతులకి తన కభ్యంతరమెందుకు? పరమానందంతో ఆ రాత్రి అనుపమ ఇంటి తలుపులు నెమ్మదిగా తోసుకుంటూ లోపలకి అడుగుపెట్టాడు సాగర్.

''అనూ! ఎక్కడ?'' అని రహస్యంగా పిలిచాడు.

''ష్'' అని ఆమె దగ్గరగా వచ్చి అతని నోరు మూసింది.

ఆమె నుంచి పొంగివస్తున్న పరిమళం గుబాళింపుకు అతనికొళ్ళంతా పులకలెత్తిపోయింది. ఆమెతో గడిపే మధుర క్షణాలు జీవితాంతం గుర్తుండి పోవాలని ఆమెకిష్టమైన పెర్‌ఫ్యూమ్‌ని స్ప్రే చేసుకు రమ్మని ముందే చెప్పాడు.

అతని చేయి పట్టుకుని మంచం దగ్గరకు తీసుకువెళ్ళి కూర్చోబెట్టింది.

''నేనెంత అదృష్టవంతుణ్ని''

అతను మరోమాట అనకుండా తన పెదవులతో అతని నోరు మూసేసింది ఆమె. ప్రేమ జ్వాలని అతనిలో రగిలించినట్లయింది. అతని ముఖాన్ని ముద్దులతో ముంచెత్తి తన ఎద పొంగులకి గాఢంగా హత్తుకుంది ఆమె. తన కోరికను బయటపెట్టినప్పుడు ఎంత బెట్టు చేసింది! ఇప్పుడెలా ప్రేమ తమకంతో ప్రజ్వరిల్లుతోంది! ఎంత నెరజాణ! ఆమె సుతి మెత్తని వక్షోజాలు ఇచ్చిన స్పర్శ అప్పటికే అతని నరనరంలోను రగులుతున్న కోరికను జ్వాలాజ్వలితం చేసింది. ''దేనికి ఆలస్యం?'' అని అతని చెవిలో గుసగుసలాడింది. అతనిలో వల్లమాలిన కోరిక చివ్వున లేచింది. తన చిలిపి చేష్టలతో ఆమెను రంజింప చేయాలని అతను అనుకుంటే అంతకుమించిన కొంటె పనులతో అతన్ని చిత్తు చేసింది ఆమె. అతనిలో భగభగమని రగిలిన కోరికల మంటల్లో ఆమె సోయగాలు సమిధలై కాలాయి!

కోరిక తీరిన మత్తులో అతనామె నగ్న శరీరానికి పెనవైచుకుపోయాడు. అలా ఎంతసేపు గడిచిపోయిందో అతనికి తెలియదు.

పక్కగదిలో పిల్ల ఏడుపు వినిపించింది. అతను వెళ్ళవల్సిన వేళయిందన్న సంకేతంతో అతన్ని సుతిమెత్తగా త్రోసింది ఆమె.

''నేనీ రోజుని నా జన్మలో మర్చిపోలేను'' ఆపై అతను మాట్లాడకుండా అతని నోరుమూసి ఆ చీకట్లో తన బట్టలు వెతికి వేసుకుని ఆమె వెళ్ళిపోయింది. గబుక్కున ఆమె చేయి పట్టుకుని లాగి తన వేలి ఉంగరాన్ని ఆమె వేలికి తొడిగి విడిచేసాడు తను.

★ ★ ★

''ఎక్కడికీ బయల్దేరారు?'' అని అడిగింది వందన మందహాసంతో.

''నువ్వెక్కడికైనా వెడుతున్నప్పుడు నేనడుగుతున్నానా?'' అన్నాడు సాగర్ వ్యంగ్యంగా.

''ఫరే ఛేంజ్ మీతో కలిసి వద్దామని! మనం శ్రీధర్ ఇంటికి జంటగా వెడితే వాళ్ళానంద పడతారని!'' అని ఆమె ముసిముసిగా నవ్వింది.

అతను గతుక్కుమన్నాడు.

''మీరు అతనికి ప్రమోషన్ ఇచ్చారని వాళ్ళు పెద్ద ఇంటికి మారబోతున్నారని, అనుపమని ఏడ్స్ చేయమన్నారని నాతో చెపితే నేనూ సంతోషించేదాన్నిగా?''

అతని ముఖం జేవురించింది. ''ఇవన్నీ నీకెవరు చెప్పారు?''

''అనుపమే చెప్పింది. మీరు చేసిన మేలు ఈ జన్మలో మర్చిపోలేనంది. నేను చేసిందేముంది? ఎంత ఘనకార్యం చేయటానికయినా ఆయనే సమర్థులు అని చెప్పాను''

ఏదో నిస్సత్తువ కమ్మినట్టయి చటుక్కున సోఫాలో కూలబడ్డాడతను.

''మళ్ళీ శ్రీధర్ని ఎప్పుడు ముంబైకి పంపాలనుకుంటున్నారు?''

''ఏమిటి నీ ఉద్దేశం?''

''ఈ మారయినా సరయిన ఉంగరం తీసుకువెడతారని! మేమిద్దరం కవలల్లా ఉంటామని మీరిదివరకే సర్టిఫికెట్ ఇచ్చారు కదా- పోనీ ముందుగా నా వేలి ఆది చూపించి ఉంగరం చేయించకపోయారా?'' అంటూ తన వేలికి లూజుగా ఉన్న ఉంగరాన్ని అతనికి చూపించిందామె.

అతని ముఖాన కత్తి వాటుకి నెత్తురు చుక్కలేదు.

''ఒక్కసారి మీ కోరిక తీరినంత మాత్రాన మీరు వదలిపెట్టరని నాకు తెలుసు. అందుకే మళ్ళీ ఎప్పుడు వెడుతున్నారని అడిగా!''

''నీకెందుకు? నువ్వెక్కడికి వెళ్తొస్తున్నావో నిన్నడుగుతున్నానా?''

''మీలాంటి ఉదారులైన భర్త దొరకటం నిజంగా నా అదృష్టం! రేపు మీరు అనుపమ ఇంటికి వెళ్ళినప్పుడు నేను సరాసరి శ్రీధర్ని నా పడకగదికి పిలుచుకున్నా అభ్యంతరం చెప్పని విశాల హృదయం మీది!''

''నీకెంత ఒళ్ళు పొగరు? నువ్వేమంటున్నావో నీకు తెలుస్తోందా?''

''మీకున్నంత ఒళ్ళు పొగరు నాకే ఉండుంటే ఇలా ఇంట్లో ఎందుకు పడివుంటానండీ! కాల్‌గర్ల్‌తో మీరెలా తిరుగుతున్నా నేను నోరెత్తలేదు. చక్కగా సంసారం చేసుకుంటున్న వాళ్ళని వంచనతో లొంగదీసుకుంటూంటే ఎలా వూర్కోను!''

''ఎవరికైనా డబ్బు చేదా?'' అన్నాడతను పెడసరంగా.

''ఎంత నీచంగా ఆలోచిస్తున్నారు? అనుపమకి పాతికవేల చెక్కు ఎరచూపించి లొంగదీసుకుకోగలిగాననేగా మీ ధీమా! నీ మొగుడి ఘనకార్యం చూడండమ్మా అని ఆ చెక్కు తెచ్చి నా ముఖాన కొట్టింది!'' అని ఆ చెక్కుని అతని ఒళ్ళోకి విసిరింది ఆమె.

అతని ముఖం వివర్ణమైంది.

''వాళ్ళకేవో అవసరాలున్నాయని డబ్బిచ్చి కొనగలిగాననుకున్నారు మీరు. కాని, అలాంటి టేలంటు ఉన్నవాడికి మరో చోట ఉద్యోగం దొరకదా! అనుపమ తలుచుకుంటే మీ బ్రతుకు బజారుకీడ్చి ఉండేది. అన్నం పెట్టిన చేతినే కరవకూడదన్న ఉత్తమ సంస్కారం కలది కనుక జరిగిందంతా నాకు చెప్పింది.''

''నా కోరిక తీర్చిన సంగతి చెప్పలేదా?'' అని అడిగాడు వ్యంగ్యంగా.

''ఆ రాత్రి మీ కోరికేకాదు, నా కోరికా తీరింది'' ఆమె నవ్వింది.

''ఏమిటి నువ్వనేది?'' అన్నాడతను అయోమయంగా చూస్తూ.

''ఎంతో మందితో రొమాన్సు చేసే నా భర్త ప్రతాపం ఎంత గొప్పదో చూడాలని నాకూ మనసయి ఆ రాత్రి నా కోరిక తీర్చుకున్నాను. ఇంటి నుంచి మీకన్నా గంట ముందువెళ్ళి గంట తర్వాత ఎందుకు వచ్చాననుకున్నారు?''

''ఎం...దు...కు...?'' అన్నాడు గుడ్లు మిటకరిస్తూ.

''ఇంకా అర్థం కాలేదా? పోన్లెండి. కాకపోవటమే మంచిది! ష్..'' అని నోటికడ్డంగా వేలుంచి పకపకా నవ్వింది వందన.

ఆనాడు అనుపమ ఇంట్లో చీకట్లోని గుసగుస చెవిలో వినిపించినట్లయి సాగర్ గుండె గుభేల్మంది!

☆